# ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు పట్టం కట్టండి

■ ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్

ఖానాపూర్, అక్టోబర్ 20 : రాబోయే ఎన్నికల్లో తనను ఆశీర్వదించి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ప్రజలు గెలిపించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా ఖానాపూర్‌లోని వాసవి కన్యాకపరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ అనేక పథకాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అందరికీ ఆమోదయోగ్యంగా ఉందని ప్రజలు పార్టీకి మళ్లీ పట్టం కట్టాలని కోరారు. మహజన్ జితేందర్, బుచ్చన్న, వీరేశ్ తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్‌ను సన్మానిస్తున్న ఆలయ కమిటీ అధ్యక్షుడు జితేందర్

# ఉచిత మెగా వైద్య శిబిరం

ఖానాపూర్ రూరల్, అక్టోబర్ 20 : గోసంపల్లెలో హర్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ప్రజలకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. వైద్యులు కొక్కుల ప్రశాంత్, శ్రావణ్ కుమార్, అర్చన, సర్పంచ్ టెకు గంగారాం పాల్గొన్నారు.


మందులు అందిస్తున్న వైద్యులు


అవగాహన కల్పిస్తున్న సీఐ మోహన్

## పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

పెంబి, అక్టోబర్ 20 : దసరా పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని ఖానాపూర్ సీఐ మోహన్ సూచించారు. శుక్రవారం మండలంలోని మందపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొడువలకు తావులేకుండా ప్రజలందరు ఐకమత్యంతో పండుగను జరుపుకోవాలన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐ రజినీకాంత్, సర్పంచ్ చెర్పూరి సుధాకర్, వైస్ ఎంపిపి గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇజ్రాయెల్ దాడులపై నిరసన

ఖానాపూర్, అక్టోబర్ 20 : పాలస్తీనా దేశంపై ఇజ్రాయెల్ చేస్తున్న దాడులను నిలిపివేయాలని ఎన్టీఆర్ చౌరస్తాలో సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా నాయకులు శుక్రవారం నిరసన చేపట్టారు. ఉమ్మడి జిల్లా కార్యదర్శి నంది రామయ్య మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితి శాంతిని నెలకొల్పేలా చర్యలు తీసుకో వాలన్నారు. నాయకులు అంకుశ్‌రావు, రాజన్న, జ్యోతిరాం, మోహన్ పాల్గొన్నారు.


ఎన్టీఆర్ చౌరస్తాలో నిరసన తెలుపుతున్న సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా నాయకులు

# దుర్గామాతకు ప్రత్యేక పూజలు

ఖానాపూర్, అక్టోబర్ 20: శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా ఖానాపూర్‌లోని దుర్గామాత మండపాల వద్ద మహిళలు శుక్రవారం కుంకుమ పూజలు నిర్వహించారు. ఆయా కాలనీల మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. శివాజీనగర్, పద్మావతినగర్ కాలనీల్లో అర్చకులు పీసుపాటి రేవంత్ శర్మ, నరసింహమూర్తి కుంకుమార్చన చేయించారు. భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అడ్డగట్ల రాజన్న, నిమ్మల రమేశ్ బక్కశెటి లక్ష్మణ్, ద్యావతి రాజేశ్వర్, రాజన్న, సందీప్ తదితరులు పాల్గొన్నారు. అలాగే లక్ష్మీ వేంకటేశ్వరాలయంలో మూల నక్షత్రం సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు అడ్డగట్ల రాజన్న, నిమ్మల రమేశ్ భక్తులు పాల్గొన్నారు.


ఖానాపూర్ : దుర్గామాత మండపం వద్ద కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు

**ముత్యాల పోచమ్మ ఆలయంలో..**

ఖానాపూర్ టౌన్, అక్టోబర్ 20 : ఖానాపూర్‌లోని ముత్యాల పోచమ్మ ఆలయంలో శుక్రవారం జననీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చండీహోమం నిర్వహించారు. అమ్మ వారికి అర్చకులు శరత్ చంద్ర ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం చేశారు. మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, ఆలయ అధ్యక్షుడు కొండాడి నాగేందర్, కల్వకుంట్ల నారాయణ, రాము నాయక్, వెంకట్ మహేంద్ర, తోట సుమిత్, అశోక్‌రావు, గౌరికర్ రాజు, లాండెరి రమేశ్, చింతపండు శ్రీను, సూర శ్రీను, మహిళలు పాల్గొన్నారు.


ఖానాపూర్‌టౌన్ : చండీహోమంలో పాల్గొన్న భక్తులు

**అంబారిపేటలో..**

కడెం, అక్టోబర్ 20 : మండలంలోని అంబారిపేట గ్రామంలో శుక్రవారం దుర్గామాత మండపం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మహిళలు కుంకుమార్చన నిర్వహించారు. 116 నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు అర్చకులు కొండమచారులు తెలిపారు. సర్పంచ్ కొప్పుల లక్ష్మీ, ఎంపీటీసీ కట్ల సింధూజ, స్థానిక నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

**దస్తురాబాద్‌లో..**

దస్తురాబాద్,అక్టోబర్ 20 : పలు గ్రామాల్లో దుర్గామాత మండపాల వద్ద ప్రత్యేక పూజలు కొనసాగుతున్నాయి.శుక్రవారం మూల నక్షత్రం సందర్భంగా సరస్వతి మాత రూపంలో భక్తులకు అమ్మవారు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షర అభ్యాసాలు చేయించారు. చండీ హోమాన్ని నిర్వహించారు.

# గ్రామాలాభివృద్ధిపై సర్కారు ప్రత్యేక దృష్టి


మండల కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న మహిళా కమ్యూనిటీ భవనం

■ డీఎంఎఫ్‌టీ ద్వారా రూ.80.5 లక్షలు మంజూరు
■ పెండింగ్ పనులకు మోక్షం

దస్తురాబాద్, అక్టోబర్ 20 : గ్రామాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. మండలానికి 2023-2024 డీఎంఎఫ్‌టీ ద్వారా గ్రామ పంచాయతీకి రూ. 5 లక్షల చొప్పున మొత్తం రూ 80.5 లక్షలను ప్రభుత్వం మంజూరు చేసింది. డీఎంఎఫ్‌టీ నిధుల ద్వారా గతంలో కొన్ని గ్రామాల్లో కమ్యూనిటీ భవనాలను నిర్మించారు. అవి ప్రస్తుతం అసంపూర్తిగా ఉన్నాయి. ప్రభుత్వం మళ్లీ డీఎంఎఫ్‌టీ ద్వారా నిధులను మంజూరు చేసింది. దీంతో పెండింగ్‌లో ఉన్న మహిళా, కుల సంఘాల కమ్యూనిటీ భవనాలకు మోక్షం లభించనున్నది. అలాగే నూతన కమ్యూనిటీ భవనాలను సైతం నిర్మించనున్నారు. ఎన్నికల కోడ్ రావడంతో పనులను ప్రారంభించలేదు. కోడ్ ముగిశాక అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు.

**రూ. 80.5 లక్షలతో పనులు..**

మండలంలోని 13 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. మహిళా, కుల సంఘాలకు కమ్యూనిటీ భవనాలు, హైమాస్ట్ లైట్లు ఏర్పాటు, పాఠశాలలో మరమ్మతు పనులకు ఈ నిధులను వినియోగించనున్నారు. భూత్కూర్ గ్రామ పంచాయతీకి రూ.14 లక్షలు, మున్యాల గ్రామ పంచాయతీకి రూ.10 లక్షలు, దేవునిగూడెం గ్రామ పంచాయతీకి రూ.6.50 లక్షలు, పెర్కపల్లె, దస్తురాబాద్, ఆకొండపేట, మల్లాపూర్ గోండు గూడెం, గొడిసెర్యాల, గొడిసెర్యాల గోండు గూడెం, ఎర్రగుంట, రేవోజిపేట, బుట్టాపూర్, మున్యాల తండా గ్రామ పంచాయతీలకు రూ. 5 లక్షల చొప్పున నిధులు మంజూరయ్యాయి.

**అభివృద్ధి పనులకు ప్రాధాన్యత..**



డీఎంఎఫ్‌టీ ద్వారా గ్రామ పంచాయతీకి రూ. 5 లక్షల చొప్పున మొత్తం రూ. 80.5 లక్షల నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. ఎన్నికల కోడ్ ఉన్నందున అభివృద్ధి పనులు ప్రారంభించలేదు. ఎన్నికలు పూర్తి అయ్యాక అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం. బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నది. ఇందులో భాగంగానే గ్రామంలో కమ్యూనిటీ భవనాలను నిర్మించేందుకు, మౌలిక సదుపాయాలకు నిధులను కేటాయించింది. సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యావాదాలు.

- సింగరి కిషన్, ఎంపీపీ(దస్తురాబాద్)